News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :24 | ఖమ్మం | శుక్రవారం, మార్చి 14, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఎవరి ట్రాప్‌లో పడను.. నేనేంటో హై కమాండ్‌కు తెలుసు

- ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదు
- గాంధీ ఫ్యామిలీతో అనుబంధం ఉంది
- కేంద్ర కేబినెట్ అనుమతిస్తే మెట్రో పనులు స్టార్ట్ చేస్తం
- కేసీఆర్ అసెంబ్లీలో చర్చలకు రావాలె
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్



ఢిల్లీ: తాను ఎవరి ట్రాప్ లో పడబోనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తనకు గాంధీ కుటుంబంతో మంచి అనుబంధం ఉందని చెప్పారు. ఈ విషయంలో ఫొటోలు చూపించాల్సిన అవసరం లేదన్నారు. తానెవరో తెలియకుండానే పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి పదవి ఇచ్చారా..? అని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కాదు.. అసెంబ్లీలో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నందునే తనను ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు. పదేండ్లలో కేసీఆర్

వివరాలు 2లో..



# జగదీశ్ రెడ్డిపై వేటు



## సెషన్ అయిపోయే వరకు నో ఎంట్రీ

### సస్పెండ్ చేస్తూ మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపాదన

- వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- సభ్యత్వం రద్దు చేయాలని కోరిన మంత్రి సీతక్క
- ఎథిక్స్ కమిటీకి పంపుతామన్న డిప్యూటీ సీఎం భట్టి
- సభలో ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై బడ్జెట్ సెషన్ ముగిసే వరకు సస్పెన్షన్ వేటు పడింది. స్పీకర్ చైర్ ను అవమాన పర్చేలా వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రిపై వేటు వేయాలని ప్రతిపాదిస్తూ శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీర్మానం ప్రవేశపెట్టగా.. సభ ఆమోదంతో స్పీకర్ నిర్ణయాన్ని అమలు చేశారు. ఇవాళ ఉదయం సభ ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది...

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ ఏకగ్రీవం

- ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటన
- కాంగ్రెస్ నుండి ముగ్గురు, బీఆర్ఎస్, సీపీఐ నుండి ఒక్కొక్కరు చొప్పున ఏకగ్రీవం

వివరాలు 2లో..



## నాగబాబు, బీద రవిచంద్ర సహా ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

- టీడీపీ నుండి ముగ్గురు నామినేషన్లు
- బీజేపీ నుండి సోము వీర్రాజు, జనసేన నుండి నాగబాబు నామినేషన్లు
- ఏకగ్రీవమైనట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి

వివరాలు 2లో..



## రేపటి నుండి ఒంటిపూట బడులు

ఒంటిపూట బడులపై తెలంగాణ విద్యాశాఖ కీలక ప్రకటన



- ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమవుతాయన్న విద్యాశాఖ
- ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు బడులు
- ప్రభుత్వ, ప్రైవేట్ పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ఆదేశాలు
- మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ప్రకటన

వివరాలు 2లో..

## అసెంబ్లీ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పెడతాం

- స్పీకర్ ను జగదీశ్ రెడ్డి అవమానించలేదన్న హరీశ్ రావు
- రికార్డులు తీయాలని స్పీకర్ ను అడిగినా తెప్పించలేదని విమర్శ
- అసెంబ్లీ మీడియా పాయింట్ ను కూడా బ్లాక్ చేశారని మండిపాటు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్ ను అవమానించలేదని మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సభ ప్రతి ఒక్కరిదని... 'మీ' అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని చెప్పారు. 'మీ ఒక్కరిది' అనే పదం కూడా అన్ పార్లమెంటరీ

వివరాలు 2లో..



## విశాఖలో రూ.11,498 కోట్లతో 46.3 కి.మీ. మెట్రో



విశాఖపట్నంలో ఫేజ్-1 కింద 46.3 కి.మీ. పరిధిలో 3 కారిడార్లతో రూ.11,498 కోట్ల వ్యయంతో మెట్రో రైల్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రభుత్వం డీపీఆర్ ఆమోదించిందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. కేంద్రం నుంచి


వివరాలు 2లో..

## సీఎం కావాలనే కోరిక నాకు లేదు

- నేనొకటి మాట్లాడితే మరొకటి ప్రచారం
- ప్రస్తుత రాజకీయ జీవితంపై సంతృప్తిగా ఉన్న
- ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తం
- జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తున్న
- మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్ చాట్

వివరాలు 2లో..

ముఖ్యమంత్రి కావాలనే కోరిక తనకు లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతానికి తన రాజకీయ జీవితంపై సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. 'ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన. ప్రస్తుతం మంత్రిగా ఉన్న నాకు పదవులపై ఎలాంటి కోరికలు లేవు.



## గుంజీలు తీసిన గురువు

- తనకు తానే శిక్షించుకున్న ప్రధానోపాధ్యాయుడు
- పిల్లల్లో మార్పునకు.. విసిగి, వేసారి వినూత్న ప్రయత్నం
- విజయనగరం జిల్లాలో ఘటన

ఆ ప్రధానోపాధ్యాయుడు పిల్లలను తల్లిదండ్రులు అదుపు చేయడం లేదని, పాఠశాలకు సక్రమంగా పంపడం లేదని, విద్యార్థులు చదువుల్లో వెనుకబడ్డారని ఆవేదన చెందారు. ఒకప్పుడు మంచి ఫలితాలు సాధించి, ట్రిపుల్ ఐటీకి విద్యార్థులను పంపిన పాఠశాలలో

వివరాలు 2లో..



## నేతల స్టేచర్ గురించి కాదు.. ప్రజల ఫ్యూచర్ గురించి ఆలోచించండి

- రైతులను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న బండి సంజయ్
- అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచన
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్న

వివరాలు 2లో..



## ఇక ఇంటర్‌లో ఎంబైపీసీ చదవచ్చు



- రెండో భాషగా తెలుగు, సంస్కృతానికి బదులు వేరే సబ్జెక్టుకు అవకాశం
- గణితంలో ఏ, బీ పేపర్లు కలిపి ఒక్కటే పేపర్
- ఏటా ఫిబ్రవరిలోనే పబ్లిక్ పరీక్షలు
- సంస్కరణలకు ఆమోదం తెలిపిన ఇంటర్మీడియట్ విద్యా మండలి

వివరాలు 2లో..

# జగదీశ్ రెడ్డిపై వేటు.. సెషన్ అయిపోయే వరకు నో ఎంట్రీ

- మొదటి పేజి తరువాయి
ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పీకర్ ను నువ్వు అని సంబోధించారని పేర్కొంటూ కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. ఈ క్రమంలో జగదీశ్ రెడ్డి 'సభ మీ సొంతం కాదు సభ అందరిదీ కాదు సభకు మీరు పెద్ద మనిషి మాత్రమే' అని స్పీకర్ ను ఉద్దేశించి వ్యాఖ్య చేశారు. దళిత స్పీకర్ ను కావాలని అవమానించారని పేర్కొంటూ కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. 15 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించిన స్పీకర్ తన చాంబర్ కు వెళ్లిపోయారు. సభ వాయిదా పడిన మూడున్నర గంటల తర్వాత తిరిగి ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య వివాదం కొనసాగింది. స్పీకర్ ను ఏక వచనం తో మాట్లాడటం బాధాకరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన అహంకారంతో వ్యవహరించారని చెప్పారు. అసెంబ్లీ ఎథిక్ కమిటీకి రెఫర్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అందరం సభా మర్యాదలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సభా పతి హక్కులను కాపాడటం అందరి బాధ్యతని అన్నారు. సభను నడిపే సర్వ హక్కులు స్పీకర్ కు భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. స్పీకర్ ను ఏక వచనం తో మాట్లాడడం చాలా బాధ కలిగించాయన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని కోరారని, ఎథిక్స్ కమిటీకి పంపి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు. స్పీకర్ స్థానాన్ని అవమాన పర్చడమేనని, సభా మర్యాదలు పాటించాల్సిన బాధ్యత ప్రతి సభ్యుడి మీదా ఉందన్నారు. రూల్ బుక్ ఆధారంగానే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ప్రతిపాదించారు.

# ఎవరి ట్రాప్‌లో పడను.. నేనేంటో హై కమాండ్‌కు తెలుసు

- మొదటి పేజి తరువాయి
ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2%కు తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణ కి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్ల లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**60 దేశాల ప్రతినిధులతో భారత్ సమ్మిట్**

తెలంగాణలో "భారత్ సమ్మిట్" పేరుతో సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. మెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వంటి వారు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం "పొలిటికల్ క్లియరెన్స్" ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ విషయంపైనే విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ ని కలుస్తున్నానని సీఎం చెప్పారు.

# ఇక ఇంటర్‌లో ఎంబైపీసీ చదవచ్చు

రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలకు ఆమోదం తెలిపింది. ఇక నుంచి విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ వంటి గ్రూపులతో పాటు ఎంబైపీసీ చదువుకునే అవకాశాన్ని కల్పించింది. దీంతో వారు మెడికల్, ఇంజినీరింగ్ చదువుకోవడానికి నీట్, జేఈఈలు రాసుకోవచ్చు. ఇంటర్మీడియట్ విద్యా మండలి సమావేశం విద్యాశాఖ మంత్రి లోకేశ్ అధ్యక్షతన అసెంబ్లీలోని ఆయన పేషిలో గురువారం నిర్వహించారు. ఇందులో 2025-26 సంవత్సరం నుంచి ఇంటర్ విద్యలో తీసుకురానున్న సంస్కరణలకు ఆమోదం తెలపడంతో పాటు విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంచేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ వివరాలిలా ఉన్నాయి.

**ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ అమలు**

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ మొదటి ఏడాదిలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) సిలబస్‌ను అమలు చేయనున్నారు. మార్చిన సిలబస్ ప్రకారం కొత్త పాఠ్యపుస్తకాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తారు. విద్యార్థులు ఆరు సబ్జెక్టులతో ఎంబైపీసీ చదువుకునే అవకాశం కల్పించారు. రెండు భాష సబ్జెక్టు(లాంగ్వేజీ)ల్లో ఒకటి ఆంగ్లం తప్పనిసరిగా చదవాల్సి ఉంటుంది. మరో దాంట్లో ఇష్టమైన సబ్జెక్టు ఎంపిక చేసుకోవచ్చు. అంటే ఎంపీసీ విద్యార్థి రెండో భాషగా తెలుగు/సంస్కృతం/హిందీ/ఉర్దూ స్థానంలో జీవశాస్త్రం తీసుకుంటే ఎంబైపీసీ చదువుకోవచ్చు. లేదా భాషలు, సైన్సు, హ్యూమానిటీస్ విభాగాల్లో 24 సబ్జెక్టుల్లో దేన్నైనా చదువుకోవచ్చు. అలాగే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చిలో కాకుండా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు.

**మారనున్న ప్రశ్నపత్రాలు..**

ప్రస్తుతం గణితంలో ఏ, బీ గా రెండు పేపర్లు ఉండగా.. వచ్చే ఏడాది మొదటి సంవత్సరం విద్యార్థులకు 100 మార్కులకు ఒకే పేపర్ ఉంటుంది. ఇప్పటి వరకు రెండు మార్కుల ప్రశ్నలు ఉండగా, కొత్త విధానంలో ఒక మార్కు ప్రశ్నలు ఇస్తారు. భౌతిక, రసాయనశాస్త్రాలు ప్రస్తుతం 60 మార్కుల చొప్పున ఉండగా..

వీటిని ఒక్కొక్కటి 85 మార్కులకు పెంచారు. మిగతావి 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ ఉంటాయి. వీటిలో కూడా ఒక మార్కు ప్రశ్నలు ఉంటాయి.

వృక్ష, జంతు శాస్త్రం సబ్జెక్టులు కలిపి జీవశాస్త్రంగా ఒకే సబ్జెక్టు 85 మార్కులకు ఉంటుంది. ఇందులో 43 మార్కులు వృక్షశాస్త్రం, 42 మార్కులకు జంతుశాస్త్రం నుంచి ప్రశ్నలు ఉంటాయి. మిగతా 15 మార్కులు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి రెండో ఏడాదిలోనే వీటిని నిర్వహిస్తారు. ఇందులోనూ ఒక మార్కు ప్రశ్నలు ఇస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో డ్యుయల్ సర్టిఫికెట్ విధానం ఉంటుంది. ఒకటి జాతీయ నైపుణ్య కౌన్సిల్ సర్టిఫికెట్, ఇంకోటి ఇంటర్మీడియట్ బోర్డు సర్టిఫికెట్.

వృత్తి విద్య కోర్సుల కోసం ఆయా కళాశాలలు స్థానికంగా ఉన్న పరిశ్రమలతో అనుసంధానం కావాల్సి ఉంటుంది.

**ఏప్రిల్ 1 నుంచే కళాశాలల ప్రారంభం**

ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు రద్దు చేయాలనే ప్రతిపాదనను నిలిపివేసింది.

2025-26 విద్యా సంవత్సరం నుంచి జూన్ ఒకటో తేదీకి బదులు ఏప్రిల్ 1 నుంచే జూనియర్ కళాశాలలు ప్రారంభమవుతాయి.

ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ఏప్రిల్ 7 నుంచి మొదలవుతుంది.

నీట్, జేఈఈ, ఈఏపీసెట్‌లాంటి పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను బోర్డు పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడంతో పాటు మెటీరియల్‌ను ఉచితంగా అందిస్తారు.

1973 నుంచి 2003 వరకు ఉన్న సర్టిఫికెట్లను డిజిటలైజేషన్ చేస్తారు.

# విశాఖలో రూ.11,498 కోట్లతో 46.3 కి.మీ. మెట్రో

- మొదటి పేజి తరువాయి
అనుమతి వచ్చిన వెంటనే కార్యాచరణ చేపడతామని తెలిపారు. జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు ఆయన శాసనసభలో సమాధానమిచ్చారు. 'రాబోయే 30 ఏళ్లకు పీహెచ్‌పీడీటీ (పీక్ హవర్, పీక్ డైరెక్షన్ ట్రాఫిక్) ఆధారంగా మెట్రో రైలు మంజూరవుతుంది. ఇది ఆ మార్గంలో కనీసం 10 వేలు ఉండాలి. 'కొమ్మాది నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు 4,137, స్టీల్‌ప్లాంట్ నుంచి అనకాపల్లి 3,763, ఎన్‌ఏడీ జంక్షన్ నుంచి పెందుర్తి 4,257, ఓల్డ్ పోస్టాఫీస్ నుంచి రుషికొండ 2,790, రుషికొండ నుంచి భీమిలికి 1,534 ఉంది. దీంతో అక్కడ మెట్రో నిర్మాణం కుదరడం లేదు. ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నాం' అని చెప్పారు. ' అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలకు మెట్రో అనుసంధానించాలి. స్టీల్‌ప్లాంట్ నుంచి అనకాపల్లి వరకు తక్కువ ఖర్చుతో లైట్ రైల్ ట్రాఫిక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి. ఎన్‌ఏడీ నుంచి పెందుర్తి, పాత పోస్టాఫీస్ నుంచి రుషికొండ, రుషికొండ నుంచి భీమిలికి ట్రామ్ విధానంలో రూ.5 వేల కోట్లు అవుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేయవచ్చు' అని ఎమ్మెల్యే కొణతాల సూచించారు.

**టిడ్కో ఇళ్లపై జగన్ దగా**

'గత ప్రభుత్వం పేదలకు టిడ్కో ఇళ్లు ఇవ్వకుండానే, 77,606 మంది లబ్ధిదారుల పేర్లతో రూ.2,275 కోట్ల రుణాలు తీసుకుంది. వారిలో 40,575 మందికి ఇళ్లు మంజూరు కూడా చేయలేదు. అయినా వారు నెలనెలా ఈఎంఐ కట్టాల్సి వస్తోంది. లేదంటే బ్యాంకులు ఎన్‌పీఏగా ప్రకటిస్తున్నాయ'ని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ చెప్పారు.'టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల మార్పు'పై అసెంబ్లీలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు.

# గుంజీలు తీసిన గురువు

- మొదటి పేజి తరువాయి
నేడు ప్రమాణాలు పడిపోవడంపై మథనపడ్డారు. స్కూలుకు సరిగ్గా రాని పిల్లల ఇళ్లకు ఉపాధ్యాయులను పంపించి, వారిలో పరివర్తనకు ప్రయత్నించారు. అయినా, ఆశించిన మార్పు కన్పించక పోవడంతో చివరకు తనకు తానే శిక్షించుకొని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఓ వీడియో సందేశం పంపించారు.విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చింతా రమణ గుంజీలు తీసిన స్వీయ శిక్ష వీడియో గురువారం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. విద్యావర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ పాఠశాలలో 285 మంది విద్యార్థులుండగా, 15 మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ఈనెల 11న విద్యార్థులను ఆవరణలోకి పిలిచిన హెచ్‌ఎం రమణ.. వారికి సాష్టాంగ నమస్కారం చేశారు. 'మేము కొట్టలేం. తిట్టలేం. ఏమీ చేయలేం. మీ ఎదుట చేతగానివారిలా చేతులు కట్టుకుని ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. క్రమశిక్షణ తప్పితే ఇక మిమ్మల్ని శిక్షించబోం. మాకు మేమే శిక్ష అనుభవిస్తాం' అంటూ వారి ఎదుటే గుంజీలు తీశారు. విద్యార్థులు 'వద్దు సర్.. వద్దు సర్' అంటున్నా, ఆయన గుంజీలు కొనసాగించారు.

**విద్య రాకపోవచ్చు.. వినయం రావాలిగా**

సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో వైరల్ కావడంతో హెచ్‌ఎం రమణ స్పందించారు. 'పిల్లలకు మా వంతుగా కనీస విద్య, సామర్థ్యాన్ని అందించాలి. ప్రభుత్వం పేద పిల్లల కోసం చక్కటి సదుపాయాలు కల్పిస్తున్నప్పుడు, ఉపాధ్యాయుడిగా మేం శ్రమించి వారిని దారిలో పెట్టకపోతే ఇదంతా వృథా అవుతుంది. పిల్లలు క్రమం తప్పకుండా బడికి రావాలని తల్లిదండ్రులతో సమావేశాలు పెట్టాం. ఇళ్లకు వెళ్లి మోటివేట్ చేశాం. తల్లిదండ్రులు కూడా 'సార్.. వాళ్లు వినడం లేదండీ, రావడం లేదండీ' అని చెబుతున్నారే కానీ, పంపిస్తామని మాత్రం అనడం లేదు. మీడియా ప్రభావంతో పిల్లల్లో క్రమశిక్షణ లేకుండా పోతోందన్న ఆవేదన నాలో ఏర్పడింది. విద్యార్థులను పాఠశాలకు రప్పించి, సన్మార్గంలో నడిపించి, సరైన విద్య నేర్పించడం నా బాధ్యతగా భావించాను. చదువు అందరికీ ఒకేలా అబ్బకపోవచ్చు. కానీ సత్ప్రవర్తన అందరికీ ఒకేలా రావాలి. దానివల్ల సమాజం శాంతియుతంగా ఉంటుందని నమ్ముతాను. పై అధికారులు కూడా మాకు ఈ సూచనలు చేస్తున్నారు. ఇప్పుడు పిల్లల్ని కొట్టడం చట్టవిరుద్ధంగా ఉంది. కోపమొచ్చి, ఒక మొట్టికాయ వేసినా, ఏం చేసుకుంటాడో అనే భయం పట్టుకుంది. మంచి చేద్దామనుకున్న చోట చెడు జరిగితే ఆ మానసిక వేదనను భరించలేం. వారిని మోటివేట్ చేయడానికి ఎన్నో నీతి కథలు చెప్పా. చాలా చేశా. అయినా చేయి దాటిపోతుంటే ఏం చేయాలో తెలియని స్థితిలో నాకు నేను శిక్ష విధించుకోవాల్సి వచ్చింది. దీనివల్ల కొంతమంది పిల్లల్లో మార్పు వచ్చినా నాకు ఆనందమే. కొందరైనా మారుతారని నమ్మి, ఇలా చేశాను' అని వివరించారు.

**సమష్టిగా ప్రమాణాలు పెంచుదాం: మంత్రి లోకేశ్**

పిల్లలను దారిలో పెట్టాలన్న సదుద్దేశంతో హెచ్‌ఎం చింతా రమణ తీసుకున్న నిర్ణయంపై మంత్రి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో స్పందించారు. 'చెప్పిన మాట వినడం లేదని విద్యార్థులను దండించకుండా, గుంజీలు తీసిన వీడియో సామాజిక మాధ్యమాల ద్వారా నా దృష్టికి వచ్చింది. అందరం సమష్టిగా పనిచేసి, విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు. విద్యా ప్రమాణాలు పెంచుదాం. పిల్లల విద్య, శారీరక, మానసిక వికాసానికి కృషి చేసి, వారి భవితకు బంగారు బాటలు వేద్దాం' అని పేర్కొన్నారు.

# నాగం గారూ... ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది?

- మొదటి పేజి తరువాయి
ఆప్యాయంగా పలకరించారు. నాగం గారూ... ఎలా ఉన్నారు... ఆరోగ్యం ఎలా ఉంది... చాలా రోజులు అయ్యింది కలిసి అంటూ ఆత్మీయంగా పలకరించారు. పిల్లలు ఏం చేస్తున్నారు అని ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న చంద్రబాబు... ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయనకు సూచించారు. ఓబులాపురం మైనింగ్ అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం జనార్ధన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఆనాటి కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు పాత ఘటనలను గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు చేసిన ప్రజా పోరాటాల గురించి చర్చించుకున్నారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని...

పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయేవాళ్లని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎంతో ఎమోషన్‌గా ఉండేవారంటూ నాటి ఘటనలను ప్రస్తావించారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి... తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# సీఎం కావాలనే కోరిక నాకు లేదు

- మొదటి పేజి తరువాయి
నేను ఒకటి మాట్లాడితే మరొకటి ప్రచారం అవుతుందన్నారు. ఎస్ఎల్? బీసీ రోబోటిక్ కోసం ఇప్పటి వరకు రూ. 4 కోట్లు విడుదల చేశామన్న ఆయన, ఇలాంటి ప్రమాదం ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా ఎస్ఎల్?బీసీని పూర్తి చేస్తామన్నారు. మాజీ మంత్రి జగదీశ్? రెడ్డి స్పీకర్? పట్ల చేసిన వ్యాఖ్యల్ని ఖండించారు. చైర్ కు గౌరవం ఇవ్వకుండా... స్థాయిని తగ్గించి మాట్లాడి స్పీకర్? ను అవమానపరిచారని విమర్శించారు. స్పీకర్ ను అవమానపరిచేట్లు మాట్లాడటం తాను ఇప్పటి వరకు చూడలేదన్న మంత్రి ఉత్తమ్?, ఆయన వ్యాఖ్యలపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరు కూడా ఆయన మాదిరిగా వ్యవహరించరన్నారు.

# రేపటి నుండి ఒంటిపూట బడులు

ఒంటి పూట బడులపై తెలంగా ణ పాఠ శాల విద్యాశాఖ తాజా గా కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటిపూ ట బడులు ప్రారంభమవుతా యని ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను అన్ని మేనేజ్‌మెంట్లు అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. కాగా, పదో తరగతి బోర్డు ఎగ్జామ్స్ కు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. అలాగే ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాలు ఉన్న స్కూల్స్ మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయని చెప్పారు. ఇక పిల్లలకు మధ్యాహ్న భోజనం 12.30 గంటలకు అందించి ఇంటికి పంపించనున్నారు.

## నేతల స్టేచర్ గురించి కాదు.. ప్రజల ఫ్యూచర్ గురించి ఆలోచించండి

:తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రైతు భరోసా ఇవ్వడం లేదని, రుణమాఫీ పూర్తి చేయరని, పంట నష్ట పరిహారం ఇవ్వరని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే ఇదేనా? అని ప్రశ్నించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా... రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. అసెంబ్లీలో రైతు సమస్యలపై చర్చించాలని బండి సంజయ్ సూచించారు. కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలని... యాసంగి పూర్తయ్యేంత వరకు నీళ్లు వదలాలని కోరారు. కాలువల్లో నీళ్లున్నా ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్నించారు. 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నా ప్రభుత్వానికి అన్నదాతల ఆక్రందనలు వినిపించడం లేదని సంజయ్ మండిపడ్డారు. ప్రతి విషయాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టేసి రేవంత్ ప్రభుత్వం తప్పించుకోవాలనుకుంటోందని విమర్శించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని అన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పెడతాం

- మొదటి పేజి తరువాయి
కాదని అన్నారు. కాంగ్రెస్ సభ్యులు ఎందుకు నిరసన వ్యక్తం చేశారో... సభను స్పీకర్ ఎందుకు వాయిదా వేశారో అర్థం కావడం లేదని చెప్పారు. దళిత స్పీకర్ ను అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదని హరీశ్ అన్నారు. స్పీకర్ ను కలిశామని... రికార్డులు తీయాలని అడిగామని చెప్పారు. 15 నిమిషాలు అయినా వీడియో రికార్డును స్పీకర్ తెప్పించలేదని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడకుండా బ్లాక్ చేశారని... స్పీకర్ ప్రజాస్వమ్యబద్ధంగా పని చేయాలని, లేకపోతే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెడతామని చెప్పారు.

# నాగబాబు, బీద రవిచంద్ర సహా ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏక్రగీవమయ్యాయి. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవ మైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. టీడీపీ నుండి ముగ్గురు, జనసేన, బీజేపీ నుండి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. ఏకగ్రీవం కావడంతో జనసేన తరఫున నామినేషన్ దాఖలు చేసిన కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు), బీద రవిచంద్ర (టీడీపీ), బి తిరుమల నాయుడు (టీడీపీ), కావలి గ్రీష్మ (టీడీపీ), సోము వీర్రాజు (బీజేపీ) ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్ వనితారావు వెల్లడించారు. అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

# ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ ఏకగ్రీవం

తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మె ల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రక టించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు, బీఆర్ఎస్ నుండి ఒకరు, సీపీఐ నుండి ఒకరు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినే షన్లు దాఖలు చేశారు.దీంతో, కాంగ్రెస్ అభ్యర్థులు
విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీలుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.వీరితో పాటు ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, నిబంధనల మేరకు లేవంటూ రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటి సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. గడువు ముగిసేవరకు ఐదు నామినేషన్లు మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.

# సొంతపార్టీ నేతలపై రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు?

తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే హిందువులకు రక్షణ ఏర్పడుతుందని గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నేత రాజా సింగ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే పార్టీలోని సీనియర్ నేతలకు రిటైర్మెంట్ ప్రకటించి ఇంట్లో కూర్చోబెట్టాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సీనియర్ నేతలు కొందరు సీఎం రేవంత్ తో రహస్యంగా భేటీ అవుతున్నారని ఆరోపించారు. ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వంలోని కీలక నేతలను, ముఖ్యమంత్రిని రహస్యంగా కలిసి మంతనాలు చేస్తున్నారని, ఇలాంటి నేతలను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఈ చర్యలు తీసుకోవాలంటూ అధిష్ఠానానికి రాజా సింగ్ సూచించారు. కాగా, ఇటీవలి కాలంలో పార్టీలో జరుగుతున్న పరిణామాలతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చిన రాజా సింగ్.. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీజేపీ జిల్లా అధ్యక్షుల ఎంపికపైనా ఆయన అసహనం వ్యక్తం చేశారు.


# ఏజెన్సీలో డాక్టర్ గీతా పావని వైద్య సేవలు అభినందనీయం.....!

● కిడ్నీ డే సందర్భంగా కిడ్నీ వైద్య నిపుణురాలిని అభినందించిన ఐద్వా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,** భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో మహిళ కిడ్నీ వైద్యురాలు ఉండటం ఎంతో అవసరం అని గుర్తించి ఇతర ప్రాంతాలలో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో సూర్య ఆసుపత్రిని నెలకొల్పి ఈ ప్రాంత ప్రజలకు కిడ్నీ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ గీత పావని అభినందినియురాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సూర్య హాస్పిటల్స్ కిడ్నీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీత పావని శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీత లక్ష్మీ లీలావతి లు మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో సూర్య ఆస్పత్రిని నెలకొల్పటమే కాక డయాలసిస్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. చిన్న వయసులోనే వైద్య వృత్తిలో రాణిస్తున్న గీత పావని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఏజెన్సీలో అనునిత్యం కిడ్నీ సంబంధిత వ్యాధులు వ్యాధులతో బాధపడుతూ హైదరాబాద్ ఖమ్మం విజయవాడ వంటి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నుండి ఇక్కడే అన్ని రకాల కిడ్నీ వైద్య సేవలు అందడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి జీవనజ్యోతి వై పూర్ణిమ నాగలక్ష్మి కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు.





● రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్
● కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 13,** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాల లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు.
ఈ జూమ్ సమీక్ష సమావేశం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూలి అశ్వరావుపేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. గుర్తించిన స్థలం రహదారికి దగ్గరలో ఆర్టీసీ రవాణా సౌకర్యం కూడా ఉందని, దగ్గరలో పరిశ్రమలు కూడా ఉన్నాయని, ఐటిఐ స్థాపనకు అన్ని రకాల అనువైన స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ కు హబ్ గా ఉందని మరియు అశ్వరావుపేట లో వ్యవసాయ కళాశాల కూడా ఉన్నందున ఐటిఐ కళాశాలలో వ్యవసాయనికి సంబంధించి కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. దానికిగాను ఏ కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎక్కువ లాభం చేకూరుతుందో తగిన నివేదికల సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ కలెక్టర్ కు సూచించారు.

# ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మాజీ మంత్రి వనమా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,**
ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, బతుకమ్మ పండుగను రాష్ట్రం నలుమూలల వ్యాప్తింప చేసిన ఉక్కు మహిళ ఎమ్మెల్సీ కవిత అని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వాటిని ఎదుర్కొంటూ ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్సీ కవితకి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి వనమా.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బుక్యా సోనా, మాజీ కౌన్సిలర్ రుక్మెందర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకే నాయకకులు కాపు కృష్ణ, కూసాని వీరభద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు దుడల బుచ్చయ్య, ఆరిఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, సత్య నారాయణ (సంపు ), పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, నవతన్, పూల రవీందర్, బాచి, నిజాం, వినోద్, కరాటే శ్రీనివాస్, అచ్చ నరేందర్, నరకట్ల శేఖర్, పెయింటర్ రాజేష్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, నాగమణి, మునిలా, శివ, జయరాం, పెల్లి కుమార్, జానీ, శ్యాంసుందర్, దూడల కిరణ్, తుమ్మ వెంకటేశ్వర్లు, శివ, రాజు, నాగబాబు, రామకోటి, భువనగిరి శ్రీకాంత్, మహేష్, కొయ్యడ శీను, బంధుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దాసోజు శ్రావణ్ ఎమ్మెల్సీ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆకోజు సునీల్ కుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,** తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున బీసీ ముద్దుబిడ్డ డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్ ను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి బీసీ ముద్దు బిడ్డ ను ఎమ్మెల్సీగా శాసనమండలిలో అడుగుపెట్టనిచ్చిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారికి భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు..
బీసీల పట్ల మరోసారి తన ప్రేమను చూపించుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ అని అన్నారు...
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కల్పించాల్సిందే అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు

# దాతృత్వం చాటిన సర్పంచ్ దంపతులు



**మార్చ్ 13 ( సీ కే న్యూస్) చేగుంట :** ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ఏర్పాటు
చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు ల పెళ్లిరోజు సందర్భంగా బహుకారణ
పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు
దాతృత్వం చాటి ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు గురువారం బహుకరించారు. ఆ ఆది దంపతులకు ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు ధన్యవాదములతో పాటు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలు దాతృత్వాన్ని పెంపొందించి, సమాజానికి మేలు చేస్తాయాన్నారు. ప్రతి నిత్యం ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తున్న వారికే గాకుండా దాహార్తి అవసరంలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా సహాయం చేసిన స్వర్ణలత భాగ్య రాజ్ ల పెళ్లిరోజు తీపి గుర్తుగా ఏర్పాటు చేశారు. దాతృత్వ ద్వారా సమాజానికి సహాయపడటం ద్వారా దాన ధర్మాలు చేయవచ్చు అనే దానికి చక్కటి తార్కాణం అని అన్నారు. అందరూ చేస్తారు కానీ స్వర్ణలత భాగ్య రాజ్ లు కలకాలం గుర్తుండేలా చలి కాలం లో వేడి నీరు, ఎండా కాలంలో చల్ల నీరు వచ్చే డిస్పెన్సెర్ యంత్రాన్ని బహుకరించిన అందరి మనసులు హృదయాలు దోచుకున్నారు.
దాన ధర్మాలు చేయడం ద్వారా పుణ్యాలు లభిస్తాయనే సత్ సంకల్పంతో ఈ మంచి సేవలు అందించే గొప్ప మనసున్న మంచి మనసులు అని వారి సేవలను కొనియాడారు. దానం చేసే వ్యక్తి దానం స్వీకరించే వ్యక్తి అని ఆలోచించకుండా సమాజానికి మేలు చేస్తుంది అనే విశ్వాసం తో నమ్మకంతో చేసిన గొప్ప పని అన్నారు.
దానం చేయడం ద్వారా సకల శుభాలు చేకూరతాయి, మనశ్శాంతి లభిస్తుందనే సదుద్దేశ్యంతో సేవా చేసి తరించాడని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో చెగుంట తహసీల్దార్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్.రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ. సర్వేర్ రవీందర్.శ్రావణ్.రాజేష్. ప్రవీణ్.గాంధీరాజ్.రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 16న స్టేషన్ ఘన్పూర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక



● 800 కోట్లతో పలు శంకుస్థాపనలు
● స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**సీకే న్యూస్ మార్చి 13 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ :** మండలం ప్రతినిధి కమలాకర్
స్థానిక ధర్మసాగర్ మండలంలోని సుస్మిత గార్డెన్లో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరైనారు. శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా 16న 800 కోట్ల పనులతో కూడిన శంకుస్థాపనలు ప్రారంభించుకోవడం జరుగుతుంది. ఇవి కాకుండా ఇంకా అభివృద్ధి పనులు పంచాయతీరాజ్ రోడ్స్, ఆర్ అండ్ బి రోడ్స్ , ఎస్సీ కో–ఆపరేటివ్ , ఎస్ డి ఎఫ్ కింద ఉన్నటువంటి పనులను మంజూరు చేసుకోవడం , నేను గెలిచి బి ఆర్ఎస్ పార్టీలో ఉంటే నియోజకవర్గం అభివృద్ధి కాదు అని, నేను కాంగ్రెస్ పార్టీలో చేరి నా బాధ్యతగా నేను ఇంతకుముందు ఆగిపోయిన పనులు ఏమి ఉన్నవో వాటినన్నింటినీ పూర్తి చేయాలి. నియోజకవర్గంలో నా వంతు బాధ్యత ఉందని నేను గెలిచినా తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద నుండి 800 కోట్లు తీసుకొచ్చాను, ఇక నాలుగు సంవత్సరములో ముందున్నవి ఆ నాలుగు సంవత్సరం లో కూడా మరిన్ని నిధులు తీసుకొచ్చి మండలాలుగా ఉన్న గ్రామాలు పల్లె గ్రామాలను అన్నింటిని అభివృద్ధి పదం వైపు నడిపిస్తానని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మన స్టేషన్ఘన్పూర్ మీద ప్రేమ ఉన్నదని మరొకసారి గుర్తు చేస్తున్నాను 16న ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ కు వస్తున్నాడు ఆయనకు మనమందరం ఘన స్వాగతం పలకాలి. ఆరు మండలాల సమావేశాలు అయిపోయినవి, ఇది ఏడవ సమావేశం ధర్మసాగర్ ది నేను ఈ సభ 25 ,30 వేల మందితోని ఏర్పాటు చేస్తాను అనుకున్న కానీ, పార్టీ కార్యకర్తల ఉత్సాహంతో జన సమీకరణతో మేము ఎక్కువ మందిని చేస్తాం అని వివరణ నాకు మీరు ఇస్తూ ఉంటే ఈ జనాభా 50 వేల కంటే ఎక్కువైపోయింది ఈ ఏడు మండలాల జనాభాను చూస్తే నేను మీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటూ మీకు కష్టం వచ్చిన, నష్టం వచ్చిన, నేను మీతో ఉన్నానని, మీరు కూడా మీ సమస్య ఏది ఉన్న నా వద్దకు వచ్చి నాకు విన్నవించండి, ఆ పనులను నేను సఫలీకృతం చేస్తాను ,మీరు ఎప్పుడు పిలిచినా అప్పుడే మీ వద్ద ఉంటానని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ రాజారపు యాదగిరి, మాజీ ఎంపీపీ రాజు గారి రఘు. మాజీ సర్పంచ్ పెసర్ రమేష్, ప్రచార సమన్వయకర్త బొడ్డు ప్రదీప్ కుమార్, కాసిం పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ కోఆపరేటివ్ డైరెక్టర్లు ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి పంటలను సందర్శించిన వ్యవసాయ అధికారి

**మార్చ్ 13 ( సీ కే న్యూస్ ) చేగుంట :** చేగుంట మండలం గ్రామంలో వరి క్షేత్రాలకు సందర్శించిన మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ
వరిలో బ్యాక్టీరియా ఎండు తెగులు గుర్తించి దీని నివారణకు గాను కాసుగామైసిన్ 5% ంకాపర్ ఆక్సి క్లోరైడ్ 45% 500 గ్రాం లేదా ప్లాంటోమైసిన్ 100 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి ఈ వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా చాలావరకు వరి పొట్టదశలో ఉంది కావున రైతులు ఈ దశలో 20 కిలో యూరియా మరియు 12.5 కిలోల పొటాష్ వేసినట్లయితే మంచి దిగుబడులు ఆశించవచ్చని తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

పి ఎ సి ఎస్ కుమార్



**మార్చ్ 13 ( సీ కే న్యూస్) చేగుంట**
నార్సింగి మండలం భీమ్రావుపల్లి విలేజ్ లో ఇటీవల మరణించిన పులిగల దుర్గయ్య విషయం తెలుసుకున్న దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో %ూ ూా జ ాా% డైరెక్టర్ గరిజాల కుమార్ కిష్ట రాములు మంగ నరేష్ గరిజాల బాలరాజ్ కిష్టాదాసు పులగల బలరాం కిష్ట బాబు మంగ నవీన్ కాపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# కుంజ సుభద్ర భౌతిక దేహానికి నివాళులు అర్పించిన మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,** బూర్గంపహాడు మండలం ముసల మడుగు గ్రామ పంచాయతీ లో నివసిస్తున్న కుంజ సుభద్ర మరణించిన విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి మృతురాలి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారం ఖర్చులకు రూ 5000/- ( ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేసిన బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత వారితో పాటు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొడియం ముత్యాలమ్మ , గ్రామ పెద్ద కుర్సం వెంకన్న, సోడే నారాయణ, కొడిమళ్ళ మహేష్, ఈసాం సంతోష్, నాగరాజు, నాగేశ్వరావు, గోగ్గల నారాయణ, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు, బంధుమిత్రులు తదితరులు నివాళులు అర్పించినారు.

# టీడబ్ల్యూజేఎఫ్ చేయూత

- జర్నలిస్ట్ తిరుపతికి వితరణ
- రంజాన్ కుటుంబానికి సహాయం
- యోగక్షేమాలు తెలుసుకొని అభయం
- యూనియన్లకు అతీతంగా సేవలు: టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఖదీర్, శ్రీనివాసరెడ్డి, సాగర్



**సి కె న్యూస్ ప్రతినిధి:** టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు చేయూతనిస్తోంది. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుంటోంది. దీనిలో భాగంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వెలుగు దినపత్రిక రిపోర్టర్ తిరుపతిని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు తన ఇంటికి వెళ్లి గురువారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన జర్నలిస్టు షేక్ రంజాన్ కుటుంబ సభ్యులను కూడా వారి స్వగ్రామానికి వెళ్లి పలుకరించారు. ఇద్దరు జర్నలిస్టుల కుటుంబాలకు కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**జర్నలిస్టుల కుటుంబాలకు వితరణ..**

వైద్య సేవలు పొందుతూ...తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వెలుగు దినపత్రిక జర్నలిస్టు తిరుపతిని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు పరామర్శించి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. అతని హెల్త్ ప్రొఫైల్ ను పరిశీలించి, మెరుగైన వైద్య సేవల విషయంలో తమ యూనియన్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి విపత్కర పరిస్థితులున్నా...ఆరోగ్య సమస్యలున్నా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు సయ్యద్ ఖదీర్ (వి6), దువ్వా సాగర్ (దిశ), కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ( నవతెలంగాణ) తిరుపతి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి భరోసా ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

**రంజాన్ కుటుంబానికి నిత్యావసరాలు, చిరు ఆర్థిక సహాయం**

ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అకాల మృతి చెందిన జర్నలిస్టు రంజాన్ కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని ఫెడరేషన్ నేతలు హామీ ఇచ్చారు. రంజాన్ భార్య నసీమా, పిల్లలను పరామర్శించారు. కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన రంజాన్ ఖమ్మంలో ఛానల్ లో విధులు నిర్వహించేవారు. మూడు నెలల క్రితం ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతున్న దృష్ట్యా ఆ కుటుంబం ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఇంటికి వెళ్లి పరామర్శించారు. నిత్యావసర సరుకులు అందించారు. రంజాన్ పండుగ నేపథ్యంలో కొత్త దుస్తుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ నేత ఖదీర్ చిరు ఆర్థిక సహాయం చేశారు. కన్నీరు మున్నీరవుతున్న రంజాన్ కుటుంబాన్ని ఓదార్చారు. ఎటువంటి సహాయం కావాలన్నా తమను సంప్రదించవచ్చు అని నేతల ఫోన్ నెంబర్లు ఇచ్చారు. యూనియన్లకు అతీతంగా తమ సామాజిక సేవలు ఉంటాయని ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ నేతలు పేర్కొన్నారు. రంజాన్ ఖమ్మంలో అక్రిడేటెడ్ జర్నలిస్ట్ గా పనిచేసిన దృష్ట్యా ఆయన భౌతికంగా లేకున్నా ఆయన కుటుంబానికి ఖమ్మంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రాధాన్యత ఇచ్చేలా చూస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు హామీ ఇచ్చారు. ఇరు కుటుంబాలను పరామర్శించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, మానుకొండ రవి కిరణ్( హెచ్ఎంటీవీ), కూరాకుల గోపి( జనం సాక్షి ), వెగినాటి మాధవరావు ( మనమే సాక్ష్యం), షేక్ సుభాన్ ( జనం సాక్షి), కొత్తా యాకేష్( జీ న్యూస్), కొమిరె వెంకటేశ్వర్లు ( వి5), షేక్ జానీ పాషా ( రూలింగ్ వన్), గరిడేపల్లి వెంకటేశ్వర్లు ( నవతెలంగాణ), తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి స్టూడెంట్ కు ఎగ్జామ్స్ ప్యాడ్ అందించిన కాంగ్రెస్, మండల అధ్యక్షుడు



**మార్చ్ (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం భద్రకాళి రోడ్ లైన్స్ కొండాపూర్ శ్రీ దుర్గా రెడ్డి మరియు శ్రీకాంత్ రెడ్డి గార్లు చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ హాజరయ్యారు అలాగే ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేడం చంద్రకళ మరియు క్లాస్ ఉపాధ్యాయులు మరియు ప్రవీణ పాల్గొన్నారు

## సర్వాయి గుంపు, పెద్దిపల్లి ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.

కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఐటీడీప పీవో బి రాహుల్ కి వినతి పత్రాన్ని ఆదివాసీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,**
మణుగూరు మండలం సర్వాయి గుంపు, పెద్దిపల్లి ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో బి రాహుల్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ఆదివాసీలు మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని రేగుల గండి చెరువు సమీపంలో నివసిస్తున్న సర్వాయి గుంపు ఆదివాసి గ్రామంలో, మరియు సింగరేణి నిర్వాసిత పెద్దిపల్లి గ్రామంలో త్రాగునీరు రహదారి విద్యుత్ సౌకర్యం లేక పిల్ల పాపలతో చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కూనవరం గ్రామం నుండి రేగుల గండి చెరువు పంట కాలువ పక్కనుండి సమాంతరంగా సర్వాయి గుంపు వరకు మట్టి రోడ్డు ఉన్నప్పటికీ గుంతలుగా వాహనాల ప్రయాణానికి అసౌకర్యంగా ఉన్నదన్నారు. దయచేసి రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మనవి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఓ సి,-4 సింగరేణి నిర్వాసిత గ్రామమైన పెద్దిపల్లి ఆదివాసి గ్రామానికి కూడా త్రాగునీటి కటకట ఎదురవుతుందన్నారు. సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తు త్రాగునీటి బోర్లు మరమ్మత్తులకు గురయ్యాయని ఐటీడీఏ సంస్థ స్పందించి త్రాగునీటి వసతి కల్పించే విధంగా సింగరేణి యాజమాన్యానికి తగు ఆదేశాలు జారీ చేయాలను కోరారు. అదేవిధంగా ఐ టి డి ఆధ్వర్యంలో రహదారులు విద్యుత్ సౌకర్యం పాఠశాల భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆదివాసి గ్రామాలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం స్పందించాలని కోరారు. సత్వరమే ఆదివాసి గ్రామాలకు త్రాగునీటి ఏర్పాటు కు తగు చర్యలు చేపడతామని పిఓ హామీ ఇవ్వడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పి ఓ డబ్ల్యు భద్రాచలం డివిజన్ ప్రధాన కార్యదర్శి సున్నం భూలక్ష్మి, ఆదివాసీలు కల్తీ చుక్కయ్య, బాడిస రాంబాబు, పి ఓ డబ్ల్యూ భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యురాలు మరల కృపారాణి, బండ్ల కమలమ్మ సోడే అచ్చమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.

- గ్రామ శాఖ ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 13.** మండల పరిధిలోని వెలువర్తి గ్రామ ప్రజల కోరిక మేరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్, నుంచి రూ.15 లక్షలు నిధులు మంజూరు చేశారని వెలువర్తి గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి అన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తుల తో కలిసి సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని,రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అనంతరం మా గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే కు గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు సులోచన మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య మాజీ సర్పంచులు బత్తెపు అంజయ్య మల్లం శ్రీనివాస్ గౌడ్ బూడిద బిక్షం పిట్టల గణేష్ కలుకూరి చంద్రయ్య భైరు సైదులు గంజి అశోక్ దుడ్డు రమేష్ చేగూరి ఎల్లయ్య ఉక్కుర్తి మల్లేశం బాల గంగధారి చంద్రయ్య చెవ్వ చిన్న వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

సీఐ వెంకటరాజా గౌడ్



**మార్చి 13 ( సీ కే న్యూస్) చేగుంట**
హెూలీ పండుగను ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని సీఐ వెంకటరాజా గౌడ్ ప్రకటన విడుదల చేశారు. హెూలీ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పండగను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలని సూచించారు.ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం, మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

## ఉచిత బి పి షుగర్ వైద్య సేవలు వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 13 :** ఏజ్ కేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, ప్రతి నెల రెండవ గురువారం వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థలో ఉచితంగా బి పి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్. అను పేషెంట్లకు వైద్య పరీక్షలు చేసి, తగిన సలహాలను సూచనలను తెలిపారు. ఎండలు ఎక్కువ అవుతున్న దృష్ట్యా, అందరూ జాగ్రత్తగా ఉండాలని, వేలకు మందులు వాడాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పుండరీకాక్షయ్య, ప్రసాద్ నాయుడు, సుమతి, కమల ప్రియ, సాయి, శ్రీను మొదలైన వైద్య బృందం పాల్గొన్నారు.

## ఖమ్మం 57వ డివిజన్లో మున్సిపాలిటీ కమిషనర్ సుడిగాలి పర్యటన



కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం తమ సమస్యలపై వినతి..

**సికె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం మార్చి 13 2025 :- స్థానిక 57వ డివిజన్లో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ శుక్రవారం నాడు 57వ డివిజన్ నందు సుడిగాలి పర్యటన చేసినారు ఈ పర్యటనలో భాగంగా కమిషనర్ మరియు 57వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం మరియు 57వ డివిజన్ ప్రజలు కలిసి డివిజన్లో ఉన్న పలు సమస్యల మీద కమిషనర్ కు వివరించారు ఈ సందర్భంగా వారు స్థానిక 57 వ డివిజన్ లో ప్రైమరీ స్కూల్ మరియు హై స్కూల్ మరియు అంగన్వాడీ స్కూల్ మరియు స్కూల్ కి సంబడిందించిన డైనింగ్ టేబుల్ చైర్స్ మరియు డిజిటల్ బోర్డు డివిజన్ కుసంబందించిన డ్రైనేజి లు సీసీ రోడ్స్ పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాటిపై స్పందించి వెంటెనె అమలు చేస్తాం అని మునిసిపల్ కమీషనర్ తెలిపినారు ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు %ఎం% ముస్తఫా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ ప్రసాద్ డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్ వైస్ ప్రెసిడెంట్ దేవి సింగ్ మరియు రాజా పరుశరామ్ మలేష్ మస్తాన్ మోహన్ రవీందర్ భద్రం మౌలాలి యాకుబ్ వజీర్ అలియా కనకరాజు, డివిజన్ ప్రజల నాయకులు పాల్గున్నారు.

## విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ లో పంపాన దివ్య జన్మదిన వేడుకలు

**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 13 :** విశాఖపట్నం పెదవాల్తేరు పంపాన వంశస్తులు పంపాన కిషోర్ దివ్య జన్మదిన సందర్భంగా వృద్ధులకు,నిరుపేదలకు అన్నప్రసాదం, పండ్లు పంపిణీ.సమాజ సేవకుడు,రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ పంపాన ఆనంద్, ఆధ్వర్యంలో,విశాఖపట్నం రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రాయుల వసతి నందు నిరుపేదలకు,వృద్ధులకు, అనాధలకు అన్నసమర్పణ, అందజేయడంమైనది.ఈ కార్యక్రమంలో కిషోర్,దివ్య దంపతులు,పద్మని,సుధారాణి, కిషన్, అనుషా, నీహారిక, హిరణ్య, గీతిక,పంపానా ఆనంద్, సోసైటీ




నిర్వాహకులు మురళి పాల్గొన్నారు.

## ఏయూలో మాజీ వీసీ అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించాలి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 13 :** ఆంధ్రా యూనివర్సిటీలో గతంలో జరిగిన అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని. వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శాసనసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. మాజీ వైస్ చాన్సలర్ ప్రసాద రెడ్డి హయాంలో విశ్వవిద్యాలయంలో భారీ అవకతవకలు జరిగాయని.అక్రమ నియామకాలు, నిధుల దుర్వినియోగంతో పాటు.విశ్వవిద్యాలయాన్ని రాజకీయాలకు అడ్డాగామార్చాని. రూ. 20 కోట్ల రూసా గ్రాంట్ దుర్వినియోగం చేయడం, ఇస్రో నుంచి వచ్చిన రూ. 25 లక్షల నిధులు గోల్ మాల్ చేయడంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టాలన్నారు.

నాడు జగన్ విశాఖపట్నం వస్తే విద్యార్థుల తరగతులు ఆపి ఆయనకు స్వాగతం పలికేందుకు స్వయంగా వీసీనే విద్యార్థులను ప్రోత్సహించడం ఆయన బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అన్నారు. ప్రైవేట్ కాలేజీల నుంచి లంచాలు తీసుకుని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహించడం, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నాటి అధికార పార్టీకి మద్దతుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. విశ్వవిద్యాలయాన్ని పాలకుల స్వార్థ ప్రయోజనాలకు వాడుకునేలా చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించకూడదన్నారు. ఈ సందర్భంగా దీనికి స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తూ.. ఇప్పటికే ఇన్‌చార్జి వీసీపై కమిటీ వేసి నివేదిక అందించారని.. విజిలెన్స్ విచారణ పూర్తి అయిన వెంటనే దోషులను శిక్షిస్తామని.. అలాగే విశ్వవిద్యాలయ పురోభివృద్ధి కోసం విద్యా ప్రమాణాలను పెంచడం కోసం కట్టుబడి ఉన్నామన్నారు. ఏ యూ విద్యార్థులకు బోధనాసిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసి... విద్యా నాణ్యతను పెంచి ఏయూ గౌరవాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.. దీనికి సంతోసం వ్యక్తం చేసిన పల్లా శ్రీనివాసరావు ఇదే మా ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు.



## మీ కోసం మీ పోలీస్ వన్ టౌన్ పోలీస్ ప్రత్యేక సేవలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 13 :** విశాఖపట్నం నగర ప్రజల భద్రత, సౌకర్యం కోసం మీ కోసం మీ పోలీస్ కార్యక్రమాన్ని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి.డి. బాబు తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంకరబ్రత భగ్చి ఆదేశాల మేరకు, పోలీసులు ప్రజలకు డోర్ డెలివరీ పోలిసింగ్ అందిస్తూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారం చేస్తున్నారు.ప్రజల వద్దకే పోలీస్ సేవలు సాధారణంగా ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదులు నమోదు చేయాల్సిన అవసరం ఉండేది. అయితే, ఇప్పుడు ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రత్యక్షంగా ప్రతి ఇంటికి వెళ్లి మహిళలు, వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సైబర్ నేరాలు, దొంగతనాలు, చీటీల మోసాలపై అవగాహన కార్యక్రమాల్ని కండక్ట్ చేయడం జరిగింది. అవసరమైనప్పుడు పోలీస్ సహాయం కేవలం అవగాహన కార్యక్రమమే కాకుండా, ఏ సందర్భంలోనైనా 24/7 ఇన్స్పెక్టర్ కి ఫోన్ చేస్తే పోలీసులు స్పందిస్తారనీ, అలాగే, ఇన్స్పెక్టర్ జి.డి. బాబు సెల్ నం .9440796019 ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలు తెలియజేసుకోవచ్చు.పోలీసుల సేవలు నిరంతరం మీతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు పోలీసులను మరింత చేరువగా భావిస్తూ, వారి సహాయాన్ని తీసుకునే అవకాశం పొందుతున్నారు. విశాఖపట్నం సిటీ పోలీస్ శాఖ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ప్రజల అభినందనలకు పాత్రమవుతోంది.

# అంధకారంలో ఆంధ్రప్రదేశ్

- చంద్రబాబు పవన్ కళ్యాణ్ చేష్టలకు ప్రజలే బుద్ధి చెబుతారు
- దక్షిణ నియోజకవర్గంలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం
- వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 13 :** వెన్నుపోటు చంద్రబాబు రాజకీయ వికలాంగుడు పవన్ కళ్యాణ్ పిచ్చి చేష్టలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా అంధకారంలోకి వెళ్ళిపోతుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు. విశాఖపట్నం జిల్లా దక్షిణ నియోజకవర్గంలో గల 29వ వార్డు జగదాంబ జంక్షన్ వైయస్సార్ విగ్రహం వద్ద
వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకులు ఘనంగా జరిగాయి. ముందుగా మాజీ ఎమ్మెల్యే, దక్షణ నియోజకవర్గ సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్, జాన్ వెస్లీ, కొండా రాజీవ్ గాంధీ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం 29వ వార్డు వైసిపి అధ్యక్షుడు పీతల వాసు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. అనంతరం మహిళలకు పేద చీరల పంపిణీ చేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ 14 ఏళ్ల లో వైయస్సార్సీపి ప్రజల తరఫున ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఐదేళ్ల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు రామరాజ్యాన్ని అందించిన చరిత్ర వైసీపీ ది మాత్రమేనన్నారు. వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఒంటరిగా పార్టీని స్థాపించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే సంక్షేమ నందించారన్నారు. జత కట్టకపోతే ఎమ్మెల్యే కూడా అవ్వలేని పవన్ కళ్యాణ్, కుటిల రాజకీయాల చేసే చంద్రబాబు నేడు పచ్చి అబద్ధాలతో జగన్మోహన్ రెడ్డిని, ప్రశ్నించే వైసిపి శ్రేణులపై కక్ష సాధింపు చర్యలు చేయడం దుర్మార్గమన్నారు. నిజంగా దమ్ముంటే జగన్మోహన్ రెడ్డిలా ఇచ్చిన హామీలను, యువతకు రైతుకు మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ అమలు చేసి మాట్లాడాలని హితవు పలికారు. నేడు యువత పోరు కార్యక్రమం అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్స్ లో విజయవంతంగా జరిగిందన్నారు. రూ.3 వేలు నిరుద్యోగ భృతి, యువతకి ఉద్యోగ అవకాశాలుతో పాటు, జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగ యువత ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సౌత్ వార్డు ప్రెసిడెంట్స్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సౌత్ వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## శభాష్ విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంకర బ్రతా భగ్చీ

**ఒక్క ఫోన్ కాల్‌తో ప్రాణం కాపాడిన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు పోలీస్ సిబ్బందికి అభినందనలు**



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 13 :** ఈ రోజు ఉదయం 7:30 గంటలకు సుస్మిత అనే మహిళ విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ కి ఫోన్ చేసి, అన్నా క్యాంటీన్ పక్కన ఓ వ్యక్తి రక్తస్రావంతో పడిపోయి ఉన్నారని సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ శంకర బ్రతా భగ్చీ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి.డి. బాబు కి సమాచారం ఇచ్చి, వెంటనే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు.ఇన్స్పెక్టర్ జి.డి. బాబు నేతృత్వంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని, బాధితుడికి తగిన సహాయ సహకారాలు అందించి, కేజీహెచ్ కే.జి.హెచ్ ఆసుపత్రికి తరలించేందుకు సమగ్ర చర్యలు తీసుకున్నారు. కేజీహెచ్ వైద్య బృందంతో సమన్వయం చేసి అతనికి అత్యవసర వైద్య సేవలను అందించారు. విశాఖపట్నం నగర పోలీస్ శాఖ ఈ ఘటనలో కీలకంగా స్పందించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తోంది. ఈ ఘటన మరోసారి పోలీస్ శాఖ ప్రజాసేవలో ఎలాంటి అప్రమత్తతతో పనిచేస్తుందో తెలియజేస్తుంది.

# మన కిడ్నీల ఆరోగ్యం మీద పూర్తి దృష్టి పెట్టాలి కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 13 :** మన దేహం లో నిత్యం రక్తాన్ని శుభ్ర పరిచే మన కిడ్నీల ఆరోగ్యం మీద పూర్తి దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు ఎం.ఎన్.హారేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం జరిగిన ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ(ఏఐఎన్యు) ఆసుపత్రి ఆధ్వర్యంలో నగరంలోని ఆర్కె బీచ్లో చెన్నై సైకత కళాకారుడు గంజేంద్రన్ రూపొందించిన కిడ్నీ సైకత శిల్పాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేహంలో వ్యర్థాలను శుద్ధి చేసే అతి ముఖ్యమైన విధిని కిడ్నీలు నిర్వహిస్తా యన్నారు. అటువంటి ముఖ్యమైన కిడ్నీలను అత్యంత ఆరోగ్యంగా ఉంచుకోవా లన్నారు. దీనికోసం ఆరోగ్యమైన జీవన శైలిని అలవరచుకోవా లన్నారు. మన శరీరం బయటకు కనిపించే అవయవాలు ఎలా ఉన్నాయో మన కంటికి కనిపిస్తాయని, కానీ మన శరీరంలో ఉండే అంతర్గత అవయవాలు ఎలా ఉన్నాయో మనకు తెలియదన్నారు. అందుకే మన శరీరంలోని అంతర్గత అవయవాల పని తీరు పట్ల మనం ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలన్నారు. దీనికోసం నిర్ణీత కాల వ్యవధిలో అవసరమైన వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ పన్ను ఉన్నప్పుడు దాని విలువ తెలీదని, అది ఊడిపోయాక మాత్రమే దాని విలువ తెలుస్తుందనే సామెత తన స్వరాష్ట్రమైన పశ్చిమ బెంగాల్లో ఉందన్నారు. ఇదీ విధంగా కిడ్నీలు కూడా బాగా పనిచేసినన్ని రోజులు ఆరోగ్యం బాగానే ఉంటుందని, అవి చెడిపోతేనే వాటి విలువ తెలుస్తుం దన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కిడ్నీల ఆరోగ్యం కోసం నిత్యం ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు. ముఖ్యంగా హైపర్ టెన్షన్, దయాబెటిస్ మెల్లిటస్ లను పూర్తిగా అదుపులో ఉంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి యూరాలజిస్ట్ డాక్టర్ అమిత్ సాప్లే మాట్లాడుతూ మీ కిడ్నీలు బాగున్నాయా అనే థీమ్ తో ఈ సంవత్సరం వరల్డ్ కిడ్నీ డే జరుపు కుంటున్నా మన్నారు. సీరం క్రియాటినైన్, అల్ట్రా సౌండ్ టెస్ట్, యూరిన్ ఎగ్జామినేషన్ తదితర సాధారణ పరీక్షల ద్వారా కిడ్నీ వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, ఆసుపత్రి యూరాలజిస్ట్ పి.శ్రీధర్, ఆసుపత్రి నెఫ్రాలజిస్టులు ఉదయ్ దీపక్ గజారే, వైష్ణవి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు హోలీ పండుగ శు భాకాంక్షలు తెలిపిన ఐటీడీఏ పి ఓ బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 13,** ఏజెన్సీ ఏరియా పరిధిలో వివిధ కార్యాలయాలలో పనిచేయుచున్న ఉద్యోగులు, ఆశ్రమ, గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతి సంవత్సరం చతుర్దశి నాడు కాముని దహనం జరిపి, మరుసటి రోజు పాల్గున పౌర్ణమి రోజు హోలీ పండుగను జరుపుకుంటారని, వసంత కాలంలో వాతావరణం చలి నుండి వేడికి మారటం వలన వైరల్ జ్వరం, జలుబు, లాంటి వ్యాధులు ప్రభలుతాయి కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారుచేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వలన ఈ వ్యాధుల వ్యాప్తి నుండి బయట పడవచ్చనే నమ్మకముతో ఈ పండగ జరుపుకుంటారని, ఈ పండుగ అంటే అందరికీ ఆనందమే కానీ స్వయంకృత అపరాధం వలన
ఇబ్బందులు కొని తెచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, హోలీ ఆడిన తర్వాత కాలువలను, చెరువులను, నదులు, వాగులు, వంకలకు ఎవరు వెళ్ళవద్దని, సరదా మాటు న ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు
వెళ్ళకుండా నియంత్రణ చేయాలని తెలుపుతూ అలాగే ఆశ్రమ మరియు గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సరదాగా ఓడి ఆడుకున్న తర్వాత ఎవరిని బయటికి పంపకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత హెచ్ఎం వార్డెన్ చూసుకోవాలని తెలుపుతూ, అందరూ సంతోషంగా హోలీ పండుగ జరుపుకోవాలని కోరుతూ మరి ఒకసారి అందరికీ హోలీ పండుగ శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## అద్దంకి దయాకర్ ఎం ఎల్ సి గా ఏకగ్రీవం పట్ల బుడగం శ్రీనివాస్ హర్షం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,** ఉద్యమకారుడు, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కి ఎం.ఎల్.సి గా గురువారం ఏకగ్రీవం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు టి పి సి సి సభ్యుడు బుడగం శ్రీనివాస్..
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతు,అధికార ప్రతినిధి హొదాలో పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాను వివిధ మాధ్యమాల ధ్వారా తన గళాన్ని విప్పిన అద్దంకి దయాకర్ కి ఎం ఎల్ సి ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని,పార్టీ సిద్దాంతాలను నమ్ముకుని,పార్టీ కి విధేయుడిగా ఉంటు ఇటు ప్రజల్లో అటూ పార్టీ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడుగా అద్దంకి దయాకర్ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందడం విశేషమ్ అని అన్నారు..అధే విధంగ అనేకసార్లూ అధిష్టానం అధేశాల మేరకు వేరే అభ్యర్ధికి సీట్ల సార్ధుబాటూ కోసం తన టికెట్ ని కూడా త్యాగం చేసిన అద్దంకి దయాకర్ కు ఈరోజు పార్టీ గుర్తించి గౌరవించడం పట్ల, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు యెప్పటికైనా సముచిత స్థానం దక్కుతుంధనే ఆశాభావాన్ని పెంపొందించిన సిఎం రేవంత్ రెడ్డికి మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు ..



హర్షం వ్యక్తమ్ చేసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోగల శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెల్ల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలుసు సతీష్, కోటేష్, కృష్ణా రెడ్డి, సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్ ,ప్రసన్న తధితరులు ఉన్నారు..

## అడేపు వీరబాబు కు కూసుమంచి జర్నలిస్ట్ ల ఆర్థిక సహాయం..

**సి కె న్యూస్ ప్రతినిధి కూసుమంచి:** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో వర్కర్ గా పని చేసిన కూసుమంచి మండలం గైగొళ్ళపల్లి గ్రామానికి చెందిన ఆడెపు వీరబాబు కు కూసుమంచి మండల జర్నలిస్ట్ లు అర్థిక చేయూతను అందించారు. నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్య సేవల కోసం కూసుమంచి మండలం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు గురువారం ఆయన నివాసానికి వెళ్ళి వీరబాబు ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గట్టుసింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, మాతంగి భార్గవ్, కొండా శ్రీనివాస్ రావు, సారబుడ్ల గోవిందా రెడ్డి, గరిణి



నాగేశ్వరరావు, ఇరుగు శ్రీనివాస్ రావు, కొలికపొంగు సతీష్, పోశం నాగార్జున, భూక్యా రాజేష్, రాయబారపు రమేష్, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, వడ్డెబోయిన వెంకయ్య, మెడవరపు రాంబ్రహ్మం, వేముల జనార్ధన్, కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

- మార్చి 26న ఢిల్లీలో ధూంధాం
- విలేకరుల సమావేశంలో డాక్టర్ జేరిపోతుల పరశురామ్




**సికే న్యూస్ ప్రతినిధిఖమ్మం మార్చి 13:**
రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులతో జరగనున్న " ధూం దాం " కార్యక్రమానికి పెద్ద ఎత్తున కవులు కళాకారులు ప్రజలు తరలి రావాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు.
ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరుశురాం మాట్లాడుతూ...

న్యాయమైన డిమాడ్ లక్ష్యాసదానకు సంపూర్ణ మద్దతూగా ఎంపీలు,రాజ్యసభ సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రజలు ప్రజాస్వమిక వాదులు రాబోతున్నారని తెలిపారు.

1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే ఆయన విస్మరించడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుందని,
అంబేద్కర్ త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు

భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగే పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు

ఈ యొక్క కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ
ప్రజాసంఘాల రాష్ట్ర కో ఆర్డినేటర్ పాలకుర్తి కృష్ణ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రునాయక్, కంబంపాటి రాజారత్నం నరపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.

● సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,**శ్రీరామనవమి పట్టాభిషేకం వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో రామాలయ పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న పనులను వేగంగా పూర్తి చేసి నవమి వేడుకలకు ఎటువంటి ఆటంకం కరగకుండా చర్యలు చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం 1 వ వార్డు రామాలయం ఏరియాలో జరిగిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ అయోధ్యగా పేరుగాంచినటువంటి రామాలయం నందు ఏప్రిల్ ఆరో తారీఖు నాడు శ్రీరామనవమి ఉత్సవం జరుగుతున్నందున ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రసాదం పనులను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన ఇంత వరకు ఆ పనులు నత్తనడకన నడుస్తున్నాయి ఆరోపించారు. అంతేకాకుండా రామాలయం చుట్టూ మాడవీధుల అభివృద్ధి కొరకు నిధులు 100 కోట్లు నిధులు కేటాయించామని చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. టెంపుల్ అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇప్పటికే అన్యాయాన్ని గురైనటువంటి భద్రాచలాన్ని ఇటు కేంద్ర ప్రభుత్వం అటు రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఉన్న ప్రభుత్వాలు కూడా పట్టించుకోకపోవడం వలన ఏమాత్రం అభివృద్ధి జరగనందున భద్రాచలం అన్ని విధాలుగా ఎనకబడిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శ్రీరామనవమి ఉత్సవాలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు జరిగే పనులను త్వరితగతిన పూర్తి చేసే దానికి చర్యలు తీసుకోవాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. అదే సందర్భంలో మాడవీధుల పేరుతో అభివృద్ధి చేయటానికి 65 కోట్లు మంజూరు చేశామని చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం 65 రూపాయలు కూడా ఇంతవరకు విడుదల చేయకపోవడం సో చనియమని అన్నారు. ఇప్పటికైనా పాలకులు భద్రాచలం పట్ల వారికున్న వివక్షతను విడనాడాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఎంపీ ఈ జిల్లాకు సంబంధించిన మంత్రులు ఇప్పటికైనా కలుగజేసుకొని రామాలయం అభివృద్ధికి సహకరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు ధనకొండ రాఘవయ్య డివైఎఫ్ఐ అధ్యక్షులు ఆది ,మరియు స్థానిక సభ్యులు, వెంకన్న, సుధా ,గంగ, పోసి, భవాని ,తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి.

● భూ సేకరణ అధికారికి వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ శ్రేణులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 13,**మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ ప్రత్యేక అధికారిణి సుమకు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మణుగూరు సొసైటీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. గురువారం పట్టణంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ప్రభుత్వ, సింగరేణి అధికారులు పిసా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభలో భూ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజి, ఆర్అండ్ఆర్, శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. తిర్లాపురం, రామానుజవరం రెవెన్యూ గ్రామాల భూభాగంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ విస్తరణ చేయడం వలన గిరిజనులు, గిరిజనేతర రైతుల జీవనాధారమైన భూములను కోల్పోతున్నారని తెలిపారు. ఈ భూముల్లో రెండు పంటలు పండే వ్యవసాయ భూములు అధికంగా ఉండడంతో రైతుల జీవనోపాధి పై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ఓసి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్నటువంటి గిరిజన గిరిజనేతర రైతులందరికి తగిన ఉపాధి అవకాశాలు, మెరుగైన ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, పదం శ్రీనివాస్, జావిద్ పాషా, జక్కం రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే




**పెబ్బేరు మార్చి13 (సి కే న్యూస్)**ప్రభుత్వానికి ప్రజలకు వారది గా పని చేస్తున్న పెబ్బేరు ప్రెస్ క్లబ్ కు నూతనంగా స్థలం కేటాయించడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి గత కొన్ని రోజుల క్రితం పెబ్బేరు ప్రెస్ క్లబ్ తరఫున వినతిపత్రం అందజేయగా... ఎమ్మెల్యే అందుకు సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు ప్రొసీడింగ్ కాపీని గురువారం విడుదల చేశారు. పెబ్బేర్ ప్రెస్ క్లబ్ పై సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్,మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మార్చి 13:**చౌటుప్పల మండలంలో స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తాజా మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు , మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బరాజు గౌడ్ అన్నారు. గురువారం స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని మణికంఠ కాలనీ, లింగోజిగూడెం, మరియు అంకిరెడ్డి గూడెం, పంతంగి, ఆరెగూడెం, కుంట్ల గూడెం, నేలపట్ల గ్రామాలలో 100 కె వి ఏ, 10 ట్రాన్స్ఫార్మర్లను నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే తెలంగాణలో ఎక్కడ లేని విధంగా విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్క తో మాట్లాడి నియోజకవర్గానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకొచ్చి ఎన్నో ఏళ్లుగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ ఇతర సమస్యల పరిష్కారం చూపడం జరుగుతుందని వారు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపారు. మండలంలోని కాట్రేవు , ధర్మాజీగూడెం, మసీదు గూడెం, లింగోటం, గుండ్లబావి గ్రామాలలో కూడా బిగించడం జరుగుతుందని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ముందస్తుగా వేసవికాలం దృష్ట్యా రైతులు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య , మాజీ సింగిల్విండో చైర్మన్ వెల్ల రాజశేఖర్ రెడ్డి ,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ , విద్యుత్ శాఖ డి ఈ మల్లికార్జున్ , ఏడిఈ పద్మ , ఏఈ సతీష్ , నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, గుండు మల్లయ్య గౌడ్ , మాజీ మున్సిపల్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మాజీ కౌన్సిలర్లు బాబా షరీఫ్, బొంగు జంగయ్య గౌడ్, బోడిగే బాలకృష్ణ గౌడ్, బండమీది మల్లేశం, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, మాజీ సర్పంచ్లుజాల మల్లేష్ ఉదరి నరసింహ, ముద్ధం సుమిత్ర సత్తయ్య, దేప రాజు, గోపన్న మహేష్, కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాట శంకరయ్య, సామ వెంకటరెడ్డి, పాలమాకుల నరసింహ, గుండు లక్ష్మణ్, బోయ అంబేద్కర్, గోషిక నరసింహ, గోషికా రవి, చిరిక అంజిరెడ్డి, పాక చిరంజీవి తూర్పుంటి రవి, బోయ వెంకట్, బద్దం నరేష్, కొంతం వెంకట్ రెడ్డి,, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నగేష్, బండమీది వెంకటేశం, గుండు వెంకటేశం,చెరుకు లింగస్వామి గౌడ్ ,తూర్పునూరి రవి, కంచర కుంట్ల రామ్ రెడ్డి, ఎరుకల సాయి, చౌట లింగస్వామి, పాలమాకుల యాదయ్య, గుండు నరసింహ, బోయ యాదయ్య, బోయ ఆనందు, బాత రాజు యాదయ్య , వెల్ల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిత్య ప్రధాన బాధ్యత తల్లులదే.



బాలల హక్కులపై డ్వాక్రా గ్రూపు మహిళలకు అవగాహన సదస్సు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,**బాలల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత తలులదేనని సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి అన్నారు .బాలల హక్కులపై ఎన్జీవో సంస్థ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ యాక్సెస్ టు జస్టిస్ (ఏఐడి) ఆధ్వర్యంలో గురువారం నాడు మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీ లోని మహిళల డ్వాక్రా గ్రూప్ సమావేశంలో మణుగూరు మండల సి ఎం ఎస్ గా పనిచేస్తున్న నాగుల జ్యోతి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో తల్లులుగా పిల్లల్ని ఎలా పెంచాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి సమాజంలో జరుగుతున్న మంచి చెడుల గురించి అలాగే చిన్నతనం లో పెళ్లి చేస్తే వాటి వల్ల ఎదురయ్యే ఇబ్బందులు నష్టాలు గురించి మాట్లాడారు. బాలలు బాధ్యతగల రేపటి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లుదనని ఆమె తెలిపారు. వివాహం చేయాలంటే చట్టం ప్రకారం ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండాలని బాల్య వివాహాలు నేరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కె విజయలక్ష్మి, వెలుగు సిసి లక్ష్మి, అంగన్వాడీ టీచర్ పి విజయ్ కుమారి, వివో కనకదుర్గ, బుక్ కీపర్ ఎస్.కె నఫీజా డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## శుక్రవారం శ్రీరామలింగేశ్వర జాతరకు మంత్రులు రాక

### జాతర క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేత

### మంత్రుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన

### శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

**సీకే న్యూస్ వేములపల్లి ప్రతినిధి మర్చి 13:**కాకతీయ కాలం నుండి ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర జాతరకు మంత్రులు రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పౌరసరపరాల ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జాతర సంస్కృతి కార్యక్రమంలో పాల్గొననున్నట్లు శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతర క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేయనున్నారు. కాగా కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.

## 3వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రిలే నిరాహార దీక్షలు.

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,**
భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నిరాహార దీక్షలు గురువారం నిర్వహించారు. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా
ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనుకు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టు కోవాలని ఎస్సీల వర్గీకరణ చేసిన తర్వాతనే ఇప్పుడు ప్రకటించి నటువంటి ఉద్యోగ ఎస్సీల వర్గీకరణ అమలైన తర్వాతనే ఈ ఉద్యోగ ప్రక్రియను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా లేని పక్షంలో పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉప కులాలను అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం
ఈ కార్యక్రమం ఎం ఆర్ పి ఎస్ మహిళా మండలా అధ్యక్షురాలు గుండే సుహాసిని మాదిగ మహిళా మండలా ఉపాధ్యక్షురాలు తిప్పనపల్లి సమాత మాదిగ కారుమంచి సతీష్ మాదిగ మండల ఉపాధ్యక్షులు పేరాల శోభన్ బాబు మాదిగ తిప్పనపల్లి సతీష్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మాదిగ సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు మాదిగ తోకల దుర్గప్రసద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు.

● అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,**
చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామ పంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న జయ ప్రకాష్ పాల్ 5వ తరగతి చదువుతున్న జయ ప్రశాంత్ పాల్ ఈనెల 1 వ 2 తేదీ హైదరాబాదు లోని యూసఫ్ గూడా ఇండోర్ స్టేడియంలో జరిగిన 13వ ఓపెన్ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ టెక్నో వన్డో ఛాంపియన్షిప 2025 పోటీల్లో మాస్టర్ . జయ ప్రకాష్ పాల్ జూనియర్ అండర్ 14 ఇయర్స్ స్పైర్ రింగ్ విభాగంలో కాంస్య పతాకం, మాస్టర్ జయ ప్రశాంత్ పాల్ సబ్ జూనియర్స్ అండర్ 12 ఇయర్స్ స్పైఫైరింగ్ విభాగంలో కాంస్య పతాకం సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరిద్దరిని అభినందించారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

## అర్బల్ లైఫ్ న్యూట్రీషన్ సెంటర్ ప్రారంభించిన అయిత పరంజ్యోతి




**మార్చ్ 13 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట.. నిజాంపేట్ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన అర్బల్ లైఫ్ న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి పాల్గొన్నారు. అనంతరం అయిత పరంజ్యోతిని శాలువాతో సన్మానం చేశారు,ఈ కార్యక్రమం లో సోమ సత్యనారాయణ, కొలుపుల స్వామి అయిత పురంజ్యోతిని సొసైటీ డైరెక్టర్ రఘురాములు తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచ మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించిన కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 13,
పాల్వంచ మండలంలో పలు ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు.
పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర ఎస్ సీ కాలనీలో కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి, ఆ ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కాంగ్రెస్ నాయకులు కోలేటి రాంబాబు ఇటీవల అనారోగ్యం తో బాధపడుతుండగా, ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.
బంద్రుగొండలో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించిన నిమ్మల ప్రసాద దశదిన కర్మల సందర్భంగా కొత్వాల పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ బర్ల వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పిలకా రమేష్, పైడిపల్లి మహేష్, పులి సత్య నారాయణ, కోలేటి రాంబాబు, బర్ల వెంకటేశ్వర్లు, కోలేటి ఆదిలక్ష్మి, వంగుర వెంకటేశ్వర్లు, బొంగిర శ్రీనివాస్, ప్రియాంక, తులసిరామ్‌లి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు

బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష గౌడు సంఘం గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 13.
బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడు మీడియాతో మాట్లాడుతూ .
హెూళీ పండుగను పురస్కరించుకుని భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు

బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడు పెళ్లి గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 13.
బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ .
హెూళీ పండుగను పురస్కరించుకుని భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ నర్సాయిగూడెం గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 13.
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ .
హెూళీ పండుగను పురస్కరించుకుని భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి

- నిరుద్యోగం లేని తెలంగాణను చూడాలి.
- తెలంగాణలో యువశక్తి నిర్వీర్యం అవుతుంది.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 13,
తెలంగాణ ఏర్పాటు కోసం అనేక మంది వీరులు నెలకొరిగారని చదువుకున్న యువతీ యువకులు రోడ్ల మీదకు వచ్చి అనేక ఉద్యమాలు నిర్వహించటం ఫలితంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు జరిగిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షు రాలు కుంజా రమాదేవి మా హో జన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి పేర్కొన్నారు ఈ సందర్భంగా భద్రాచలం కేంద్రంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను నేటి ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని వారు మండిపడ్డారు తెలంగాణ ప్రాంతానికి నీళ్లు నిధులు నియామకాలు అనే అంశాల పైన తెలంగాణ తిరుగుబాటు జరిగిందని వారు పేర్కొన్నారు కానీ తెలంగాణ నూతన ప్రభుత్వాలు యువకులకు ఉద్యోగాలు ఉపాధి కల్పించటలో పూర్తిగా విఫలమయ్యాయని వారు ఆవేదన చెందారు చదువుకున్న యువతీ యువకులకు మెరుగైన విద్య అందించాలని చదువు అనంతరం ఉద్యోగాలు ప్రభుత్వమే కల్పించాలని కానీ నేడు యువతి యువకులను గాలికి వదిలేసారని వారు మండిపడ్డారు నిరుద్యోగం తెలంగాణ ప్రాంతంలో తాండవిస్తుందని యువతీ యువకులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వారు అన్నారు నేటి పాలకుల అనాలోచిత విధానాలు వలన పదవీ వ్యామోహం వలన ప్రజల పైన అనేక భారాలను మోపుతున్నారని తెలంగాణ ప్రాంతానికి అవసరంలేని పథకాలు ఎర వేస్తున్నారని వారు తెలిపారు తెలంగాణ ఆకాంక్షను పక్కనపెట్టి మద్యం మాఫియాను పెంచి పోషిస్తున్నారని అలాగే పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తూ తెలంగాణ ప్రాంతాన్ని సర్వనాశనం చేస్తున్నారని వారు దుయ్యబట్టారు ఇసుక మాఫియా బియ్యం మాఫియా మెడికల్ మాఫియా పురుగుమందుల మాఫియా మధ్య దళారుల మాఫియా అనేక నిషేధిత మత్తు పదార్థాల మాఫియా పెట్రేగిపోతున్నాయని అందుకు కారణం కార్పొరేట్ సంస్థల విష కౌగిలేనని వారు అన్నారు బడా పెట్టుబడిదారులకు తెలంగాణ పగ్గాలను అప్పజెప్పారని దానివలన రాష్ట్రం మొత్తం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని సామాజిక అంశాల పైన తూట్లు పొడుస్తున్నాయని వారు ఆవేదన చెందారు ఇప్పటికైనా ప్రభుత్వాలు యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగం లేకుండా చేయాలని ఉద్యోగం ఉపాధి కల్పించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## భువనగిరి నియోజకవర్గ ప్రజలకు, వలిగొండ మండల ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు.



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి కంచనపల్లి గ్రామం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 13.
కంచన పెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి , మీడియాతో మాట్లాడుతూ .
హెూళీ పండుగను పురస్కరించుకుని భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# భువనగిరి నియోజకవర్గ ప్రజలకు, మండల ప్రజలకు,గ్రామం ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రేకల ప్రభాకర్, టేకుల సోమవారం,గ్రామం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 13. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేకల ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ .
హెూళీ పండుగను పురస్కరించుకుని భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.



# హెూలీ పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి




తల్లాడ మండల ప్రజలకు హెూలీ పండుగ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన తల్లాడ ఎస్సై కొండలరావు

తల్లాడ మర్చి 13 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగినా
పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు .
ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో ఉంటాయని తెలిపారు.



దిశా పటానీ యొక్క డ్యూయీ మేకప్ మరియు చిక్ స్టైల్ మిమ్మల్ని సమ్మర్‌కు సిద్ధం చేసింది

# పిక్ టాక్ : చీర కట్టి అందంగా మృణాల్



తెలుగు ప్రేక్షకులకు సీతారామం సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ ఆ వెంటనే హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో నటించింది. విజయ్ దేవరకొండతో కలిసి నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. అయినా మృణాల్ క్రేజ్ మాత్రం తగ్గలేదు. వరుసగా సినిమాలు చేస్తూనే ఉంది. తెలుగులో అడవి శేష్‌తో కలిసి డెకాయిట్ సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాతో పాటు హిందీలోనూ ఈ అమ్మడు రెండు మూడు సినిమాలు చేస్తుంది. సౌత్‌లో ఈ అమ్మడికి మంచి డిమాండ్ ఉంది. కానీ బాలీవుడ్ సినిమాల్లో నటించాలనే ఆసక్తిని కనబర్చుతోంది.హీరోయిన్‌గా ఎంట్రీకి ఇవ్వడానికి ముందు హిందీలో సీరియల్స్‌లో ఈమె నటించింది. సుదీర్ఘ కాలం పాటు బుల్లి తెరపై, అటు నుంచి వెండి తెరపై ఎంట్రీ ఇచ్చిన మృణాల్ ఠాకూర్ చాలా కాలం పాటు హిట్ కోసం కష్టపడింది. బాలీవుడ్‌లో సరైన బ్రేక్ దక్కలేదు. కానీ తెలుగులో చేసిన సీతారామం సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా బాలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించి అక్కడ ప్రస్తుతం మూడు నాలుగు సినిమాల్లో నటిస్తున్న విషయం తెల్సిందే. బాలీవుడ్‌లో ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టలను చేస్తున్న ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ తన ఫాలోవర్స్‌కి కన్నుల విందు చేస్తుంది.మృణాల్ ఠాకూర్ తాజాగా క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. విభిన్నమైన ఔట్ ఫిట్ తో రకరకాల మేకోవర్‌తో ఫోటోలు దిగిన మృణాల్ వాటిని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ప్రతి ఫోటోలోనూ క్యూట్‌గా, చూపు తిప్పనివ్వకుండా అందంగా మృణాల్ ఠాకూర్ ఉంది. ఇంతటి అందం మృణాల్ కి మాత్రమే సాధ్యం అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. మరోసారి మృణాల్ ఠాకూర్ అందమైన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

చీర కట్టులో చాలా అందంగా ఉన్న మృణాల్ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. టాలీవుడ్‌లో మృణాల్ ఓకే చెప్పాలే కానీ వరుసగా ఆఫర్లు వస్తాయి. కానీ బాలీవుడ్‌లో మాత్రమే ఈమె ఎక్కువ సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంది. బాలీవుడ్‌లో ఈమె పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సన్నాఫ్ సర్దార్ 2, తుమ్ హెూ తో సినిమాల్లో నటిస్తుంది. ఆ సినిమాలకు సంబంధించిన షూటింగ్ వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ఏడాదిలో రెండు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.

పావని కరణం తన మొదటి అవార్డ్ షోలో చీరలో సొగసైనదిగా కనిపిస్తుంది





# సూపర్ స్టార్ ఫ్యాన్స్.. ఇంత నమ్మకం ఏంటో..?

సెట్స్ మీద ఉన్న స్టార్ సినిమా నుంచి ఎలాంటి లీక్స్ రాకుండా జాగ్రత్తపడుతుంటారు. ఇక రాజమౌళి లాంటి డైరెక్టర్ అయితే స్ట్రిక్ట్ కండీషన్స్ తో ఈ రూల్స్ పాటిస్తాడు. సూపర్ స్టార్ మహేష్ తో రాజమౌళి చేస్తున్న సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. ఒడిశాలో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ నుంచి ఒక క్లిప్ సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. మహేష్ అలా నడుచుకుంటూ వస్తుంటే ఒకరు వచ్చి నెదుతుంటాడు.. అలా నెట్టుకుంటూ వచ్చి ఒకతని ముందు మోకాళ్ల మీద కూర్చుంటాడు.ఐతే ఆ సీన్ చూస్తే రాజమౌళి సినిమా కోసం చేస్తున్న సీన్ లా అనిపించలేదు. సినిమా షూటింగ్ నుంచి లీకైన వీడియోనే కానీ రాజమౌళి అంత భారీ బడ్జెట్ తో చేస్తున్న సినిమా ఫీల్ అయితే దానికి రాలేదు. మహేష్ రాజమౌళి సినిమా దగ్గర దగ్గర 1000 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతుందని టాక్. అలాంటి సినిమాలో అలా నాసిరకం సీన్ ఉంటుందని సూపర్ స్టార్ ఫ్యాన్స్ అనుకోవట్లేదు.ఈ వీడియో లీకేజీ మ్యాటర్ ఏమో తెలియదు కానీ జక్కన్న షూటింగ్ చేస్తున్న విధానం ఫ్యాన్స్ కు అంతు చిక్కట్లేదు. రాజమౌళి సినిమా చేస్తున్న హంగామా ఎక్కడ కనిపించట్లేదు. సైలెంట్ గా షూట్ చేస్తున్నారనే టాక్ ఉన్నా సినిమాకు హైప్ తెచ్చేలా రాజమౌళి ఎలాంటి క్లూస్ ఇవ్వట్లేదు. మరి అసలు రాజమౌళి ప్లాన్ ఏంటి ఆయన మహేష్ 29 సినిమా గురించి ఏం ఆలోచిస్తున్నాడు అన్నది తెలియాల్సి ఉంది.

ఆఫ్రికా అడవుల్లో షూటింగ్ చేస్తారన్న టాక్ వినిపిస్తున్నా అది ఎప్పుడన్నది క్లారిటీ రావట్లేదు. మహేష్ సినిమా జక్కన్న ప్లాన్ ఏంటి.. సినిమాకు ముందు ఇదివరకు ప్రెస్ మీట్ పెట్టి సెట్స్ మీదకు వెళ్లే రాజమౌళి మహేష్ సినిమాకు ఎందుకు అలా చేయలేదు. ఇలాంటి డౌట్లు చాలానే ఉన్నాయి. మహేష్ రాజమౌళి ఇద్దరు స్టార్ కాంబోలో చేస్తున్న ఈ సినిమాపై అంచనాలైతే ఆకాశాన్ని అంటేలా ఉన్నాయి. కానీ సినిమా గురించి అప్డేట్స్ మాత్రం అసలు రావట్లేదు.మరి ఈ సినిమా గురించి వీడియో లీక్స్, గాసిప్స్ ఇవన్నీ ఫుల్ స్టాప్ పడాలంటే మాత్రం సినిమా గురించి రాజమౌళి ప్రెస్ మీట్ పెట్టాలని ఆశిస్తున్నారు. ఎస్.ఎస్.ఎం.బి 29 లీకైన వీడియోపై సూపర్ స్టార్ ఫ్యాన్స్ మాత్రం ఆ వీడియోలో ఏం లేదు. అయినా జక్కన్న సినిమా గురించి అంత కంగారు పడాల్సిన అవసరం లేదని రిలాక్స్ అవుతున్నారు.